# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

లేఖ.నెం. ఒ2/337(5)2017- ఆర్.యం(ఒ).

ప్రాంతీయ మేనేజర్ వారి కార్యాలయము,
ఒంగోలు, తేది.03.08.2017.

## టెండర్ ప్రకటన

ప్రకాశం రీజియన్ నందు అమరావతి , గరుడ , ఇంద్ర, సూపర్ లగ్జరీ మరియు అల్ట్రా డీలక్స్ బస్సుల యందు గల సీట్లను మరియు లోపల వైపు ఉన్న ఫ్యాబ్రిక్ క్లాత్ ను కెమికల్ వాషింగ్ ద్వారా శుభ్రపరుచుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

1. డిపోల వారిగా ఉన్న బస్సుల సంఖ్య

| సంఖ్య | డిపో | అమరావతి | గరుడ | ఇంద్ర | సూపర్ లగ్జరీ | అల్ట్రా డీలక్స్ |
|---|---|---|---|---|---|---|
| 1 | అద్దంకి | -- | -- | -- | 13 | -- |
| 2 | చీరాల | -- | -- | 2 | 12 | 6 |
| 3 | గిద్దలూరు | -- | -- | -- | 11 | 5 |
| 4 | కందుకూరు | 2 | 0 | -- | 17 | 4 |
| 5 | కనిగిరి | 2 | -- | 2 | 18 | 16 |
| 6 | మార్కాపురం | -- | -- | 2 | 9 | 11 |
| 7 | ఒంగోలు | -- | 5 | 5 | 21 | 7 |
| 8 | పొదిలి | -- | -- | 2 | 15 | 6 |
| మొత్తము | | 4 | 5 | 13 | 116 | 55 |

2. అమరావతి, గరుడ మరియు ఇంద్ర సూపర్ లగ్జరీ మరియు అల్ట్రా డీలక్స్ బస్సులకు ప్రతి నెల రోజులకు ఒక్కసారి కెమికల్ వాషింగ్ చేయవలెను.
3. కాంట్రాక్టు దారుడు ప్రతి అమరావతి , గరుడ, ఇంద్ర, సూపర్ లగ్జరీ మరియు అల్ట్రా డీలక్స్ లకు విడివిడిగా ఒక్క బస్సుకు కెమికల్ వాషింగ్ రేటును కోట్ చేయవలెను.
4. కోట్ చేసిన రేటులు ప్రకాశం రీజియన్ లోని 8 డిపోలకు చెల్లుబాటు అగును.
5. కాంట్రాక్టు దారునకు ప్రతి నెల పైన సూచించిన బస్సులు ఇవ్వవలెనన్న నిబంధన ఏమి లేదు. బస్సు సంఖ్య పెరగవచ్చు తగ్గవచ్చు.
6. కెమికల్ వాషింగ్ నందు చేయవలసిన పనులు
   i) ప్రతి సీటు నందు పేరుకుపోయిన దుమ్మును బాగా దులపవలెను.
   ii) వాక్యూమ్ క్లీనర్ తో దుమ్మును అంతా లాగవలెను. మొత్తము దులిపిన దుమ్మును అంతా శుభ్రపరచే వరకు పై పద్ధతిని పలుమార్లు కొనసాగించవలెను.
   iii) తరవాత కెమికల్ ను అప్లయ్ చేసి సీట్లు శుభ్రపడేవరకు పలుమార్లు వ్యాక్యూమ్ క్లీనర్ తో శుభ్రపరచవలెను.
   iv) తడి సీట్లు డ్రైయ్యర్ తో ఆరబెట్టవలెను.
7. కాంట్రాక్టు దారుడు తన సొంత ఖర్చులతో రీజియన్ నందు 8 డిపోలకు మనుషులను మరియు సామగ్రిని రవాణా చేసుకొవలెను.
8. ఎటువంటి ఫిర్యాదులకు ఆస్కారము లేకుండా కెమికల్ వాషింగ్ చేయవలెను. ప్రతి ఫిర్యాదునకు రూ. 500/- అపరాధరుసుము విధించబడును.
9. కాంట్రాక్టు దారుడు బస్సుకు కెమికల్ వాషింగ్ జరిపిన తరువాత సదరు డిపో డి.యం. మరియు మెకానికల్ ఫోర్ మెన్ వారి వద్ద సర్టిఫికేషన్ తీసుకోనవలెను. పనియందు నాణ్యత లేనియెడల ఆ బస్సు సర్టిపై చేయబడదు.

Regional Manager
A.P.S.R.T.C. PRAKASAM REGION
ONGOLE.

టెండరు దారుని సంతకము

10. ప్రతి డిపో నందు కెమికల్ వాషింగ్ పూర్తి అయిన పిదప ఆపనికి సంబంధించిన బిల్లులు సందు డిపో అసిస్టెంట్ ఇంజనీరు (మెకానికల్) వారికి అందజేయవలెను.
11. పేమెంట్ కాంట్రాక్టు దారుడు సూచించిన వ్యక్తి/ సంస్థ పేరున చెక్కు రూపమున ఇవ్వబడును.
12. కాంట్రాక్టుదారుడు పనిచేయు సందర్భములో అతని వాళ్ళ బస్సులోని సీట్లకు గాని లేదా సంస్థ యొక్క ఆస్తులకు గాని నష్టము వాటిల్లిన మొత్తము నష్టాన్ని అతని తదుపరి బిల్లు మొత్తము నుండి మినహాయించబడును
13. కాంట్రాక్టు దారుడు ప్రకాశం రీజియన్ లోని 8 డిపోల యందు (02) రెండు సంవత్సరముల పాటు పనిచేయవలెను.
14. కాంట్రాక్టు దారుని పై ఫిర్యాదులు అధికమైన, పనియందు సరిపడు నాణ్యత లేకున్న అతనికి ఎటువంటి ముందస్తు సమాచారము లేకుండా ఈ కాంట్రాక్టు ను రద్దుపరుచు అధికారము సంస్థ అధికారులకు కలదు.
15. కాంట్రాక్టు దారుడు 18 సంవత్సరము లోపు పిల్లలను సదరు కాంట్రాక్టు నిమిత్తము గ్యారేజిలోపని చేయుటకు నియమించరాదు.
16. పై పని చేయు సమయము నందు కాంట్రాక్టు దారుడు నియమించిన వ్యక్తులకు/సామగ్రికి, గ్యారేజి నందు గాని, ఆర్టీసీ పరిసర ప్రాంతముల యందు గాని ఎటువంటి ప్రమాదము సంభవించినను యాజమాన్యం నుంచి ఎటువంటి నష్ట పరిహారము అందజేయబడదు. కాంట్రాక్టు దారుడే బాధ్యత వహించవలెను.
17. ధరావత్తు సొమ్ము క్రింద రూ. 50,000/- అప్లికేషన్ తో జతపరచవలెను. సదరు డి.డి.ని రీజినల్ కరెంట్ అకౌంట్, ఎ.పి.యస్. ఆర్.టి.సి., ఒంగోలు వారి పేరు మీద తీయవలెను.
18. ప్రకాశం రీజియన్ నందు అమరావతి , గరుడ , ఇంద్ర, సూపర్ లగ్జరీ మరియు అల్ట్రా డీలక్స్ బస్సుల యందు గల సీట్లను మరియు లోపల వైపు ఉన్న ఫ్యాబ్రిక్ క్లాత్ ను టెండరు ఫారములను ఈ క్రింద తెలిపిన విధముగా ఒంగోలు (మేజర్) బస్ స్టేషన్ డిపోకు ( 1500 + 18శాతము GST) రూ. 1770/- లును, 'బి' బస్ స్టేషన్ డిపోలకు అనగా అద్దంకి, చీరాల, కందుకూరు, కనిగిరి, మార్కాపురం, పొదిలి మరియు గిద్దలూరు డిపోలకు ( 750 + 18శాతము GST) రూ. 885/- లు నగదు రూపంలో చెల్లించవచ్చును. సీలు వేసిన టెండర్ కవరు పై బస్సు డిపోను తప్పని సరిగా వ్రాయవలెను.
19. టెండర్ దారులు తప్పని సరిగా మైనారిటి తీరి వుండవలెను.
20. ఎవరి పేరు మీద టెండరు ఫారము కొనెదరో వారి పేరు మీదనే టెండర్ వేయవలెను, మార్పిడి చెల్లదు. అట్లు మార్పు జరిగినచో ఆ టెండర్ ఫారము తిరస్కరించబడుతుంది. టెండర్ దారుని తరుపున టెండర్లలో పాల్గొనుటకు వచ్చెడివ్యక్తి తరుపున ఆధరైజేషన్ లెటర్ ను తీసుకొని రావలయును.
21. పాన్ కార్డు నకలు కాపీను టెండర్ ఫారముకు జతపరచవలెను
22. ఆధార్ కార్డు నకలు కాపీను టెండర్ ఫారముకు జతపరచవలెను.
23. ధరఖాస్తు లను అన్ని డిపోలలో కార్యాలయము పనిచేయు వేళలలో రుసుము చెల్లించి తేది 04.08.2017 నుండి తేది 08.08.2017 వరకు పొందవచ్చు.
24. కాంట్రాక్ట్ ను రద్దు చేయు అధికారము సంస్థకు కలదు.
25. టెండర్ దారుని లేబర్ లైసెన్స్ మరియు ఫర్మ్ రిజిస్ట్రేషన్ ను పొందిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

గమనిక: పాన్ కార్డు నకలు , ఆధార్ కార్డును నకలు టెండర్ ఫారమునకు జతపరచవలెను . అట్లు కానిచో టెండరు దారుని అప్లికేషన్ ఫారము తిరస్కరించబడును.

పై నిబంధనలకు అంగీకరించి ఆసక్తి కలిగిన వారు తమ కొటేషన్ లకు సీల్డ్ కవర్లలో పెట్టి తేది. 09.08.2017 మధ్యాహ్నం గం. 2.00 లకు ఎ.పి.యస్.ఆర్.టి.సి. రీజనల్ మేనేజరు వారి ఒంగోలు వారి కార్యాలయమునందు గల టెండరు బాక్స్ లో వేయవలెను. టెండర్ దారుల సమక్షములో తేది. 09.08.2017 న మధ్యాహ్నం గం. 3.00 లకు టెండర్లు తెరవబడును.

పైన సూచించిన నిబంధనలు అన్ని గమనించినాను.

పైన నిబంధనలకు అంగీకరించి ఈ టెండరును దరఖాస్తు చేయుచున్నాను.

టెండరు దారుని సంతకము

Regional Manager
A.P.S.R.T.C. PRAKASAM REGION
ONGOLE.